పాఠశాలను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు

ఎఫ్ఎల్ఎన్ నిర్వాహణ తీరును పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలకులు వినయ్‌కుమార్

కంగ్టి, మార్చి 15, ప్రభాతవార్త: గాంధీ నగర్ లోని ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర పరిశీలకులు వినయ్‌కుమార్ బుధవారం పరిశీలించారు. పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం నిర్వాహణ ఎలా జరుగుతోందన్న విషయమై పాఠశాలను పరిశీలించి ఆరా తీశారు. విద్యార్థుల అభ్యసన స్థాయి లను ప్రత్యేక్షంగా పరిశీలించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రహీమోద్దిన్, ఆర్‌పి అశోక్, సిఆర్‌పి తులసీరాం తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన సిపి

పోలీస్ సిబ్బందితో మాట్లాడుతున్న సిపి శ్వేత

మర్కుక్, మార్చి 15 (ప్రభాతవార్త): మర్కుక్ పోలీస్‌స్టేషన్‌ను బుధవారం సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ శ్వేత ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెకు గజ్వేల్ ఎసిపి రమేష్ పూల బొకే అందజేశారు. అనంతరం సిపి శ్వేత పోలీ స్‌స్టేషన్ రికార్డులను పరిశీలించి మండల నేరాలపై ఎస్ఐ హరీష్‌గౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విలేజ్ పోలీసులు గ్రామాల్లో జరిగే ప్రతి సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించాలన్నారు. ఎక్కడ ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. గజ్వేల్ రూరల్ సిఐ, మర్కుక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులను తనిఖీ చేసి లోనికి పంపిస్తున్న దృశ్యం

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

11,916 విద్యార్థులకు గానూ 10,995 మంది హాజరు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : జిల్లాలో ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైనాయి. జిల్లాలోని 41 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. నిమిషం అలస్యం నిబంధనతో విద్యార్థులు ముందుగానే పరీక్షా కేం ద్రాలకు చేరుకున్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు 92 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 11,916 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 10,995 మంది హాజరు కాగా 921 మంది హాజరు కాలేదు. నిమిషం అలస్యం నిబంధనతో జిల్లాలోని హుస్నాబాద్‌లో 4, చేర్యాలలో 1, సిద్దిపేట జిల్లా కేంద్రంలో 1 చొప్పున పరీక్షకు హాజరుకాలేకపోయారని వి ద్యాశాఖ అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాం టి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా పోలీసు శాఖ అధ్వర్యంలో 144 సెక్షన్ అమలు చేశారు. కాగా ఇంటర్ పరీక్ష జరుగుతున్న తీరును సిద్దిపేటలో డిఐఈవో సూర్య ప్రకాష్, డీసీసీ అడ్మిన్ సందెపొగు మహేందర్‌లు పరిశీలించారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. మొత్తం మీద జిల్లాలో ఇంటర్ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయి.

ఇంటర్ పరీక్షల సరళిని పరిశీలించిన అదనపు కలెక్టర్

మైనార్టీ గురుకుల పాఠశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షలను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ రమేశ్

నర్సాపూర్, మార్చి 14.ప్రభాతవార్త: ఇంటర్మీడియెట్ పరీక్షలు బుదవారం ప్రారంభమైనందున మొదటి రోజున జిల్లా అదనపు కలెక్టర్ రమేశ్ నర్సాపూర్ లో ఇంటర్ పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్షా సరళిని పరిశీలించారు. బుదవారం ఆయన నర్సాపూర్ పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ ఇంటర్ పరీక్షల్లో హాజరు శాతం, ప్రశ్నా పత్రాలు, ఓఎంఆర్ షీట్ల పంపిణీ తదితర విషయాలను చీఫ్ సూపరిండెంట్ ను అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పరీక్షా హాల్‌లను సందర్శించి విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును ఆయన నిశితంగా గమనించారు. పరీక్షలు రాస్తున్న విధ్యార్థులకు మంచినీటి సౌకర్యం, ప్రథమ చికిత్స ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద నిభందనలు పాటించి శాంతియుతంగా పరీక్షలను నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రమేశ్ అధికారులకు సూచించారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

తొగుట, మార్చి 15, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎల్‌బంజారుపల్లి గ్రామంలో విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పిట్ల రామస్వామి(40) అనే రైతు రోజు మాదిరిగానే పొలం వద్దకు వెళ్లగా పొలంలో వైరు తెగి కింద పడడంతో అది గమనించని రైతు షాక్‌కు గురికాగా అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. భార్య రవళి ఫిర్యాదు మేరకు ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు. మృతునికి కూతురు, కుమారుడు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యార్థులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

సిద్దిపేట రూరల్, మార్చి 15, ప్రభాతవార్త : పిల్లలు సరైన సమయంలో పోషకాలను తీసుకున్నట్లయితే వారిలో జ్ఞాపకశక్తి పెరుగుదల, మానసిక ఒత్తిడి తగ్గడంతో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని రాష్ట్ర అయుష్ విభాగం కమిషనర్, డైరెక్టర్ ప్రశాంతతి, సిద్దిపేట పట్టణ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సులు అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదేశాల మేరకు విద్యార్థులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసి వారు మాట్లాడారు. విద్యార్థులు క్రమ శిక్షణ పట్టుదలతో చదవి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. అయుష్ విభాగం అడిషనల్ డైరెక్టర్ లింగరాజు, ఓమియో కాలేజ్ ప్రిన్సిపల్ నాగరాజు, ఎడి పరమేశ్వర్‌నాయక్, అర్‌డిడి రవినాయక్, డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ పయ్యావుల పూర్ణిమ ఎల్లం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

సివిల్ సప్లయ్ గోదాముల నిర్వాహకులపై

ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

- క్వాలిటీ కంట్రోలర్ నిర్లక్ష్యంతో లారీలు నెల రోజులుగా పడిగాపులు
-జిల్లా అధికారుల ఆదేశాలు బేఖాతర్
- త్వరగా బియ్యం బస్తాలను అన్‌లోడ్ చేయాలి
- రైతులు గాయత్రి గోదాము ఎదుట నిరసన

బియ్యంలోడ్‌తో వచ్చిన లారీలను ఖాళీ చేయకపోవడంతో నెల రోజుల పాటు గోదాము బయట పడిగాపులు కాస్తున్న దృశ్యం

కౌడిపల్లి, మార్చి 15, ప్రభాతవార్త: వానకాలం ప్రభుత్వం కోనుగోలు చేసిన వరి ధాన్యంను రైస్ మిల్లర్లు పట్టించి లారీలలో తిరిగి ప్రభుత్వానికి సరఫరా చేస్తుంటే, అన్‌లోడ్ చేసుకోకుండా నెలల తరబడి పడిగాపులు కాస్తూ అవినీతికి పాల్పడుతున్న తునికి గాయత్రి సివిల్ సప్లయ్ గోదాముల నిర్వాహకులపై ప్రభుత్వ చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ఉపాధ్యక్షులు పైడి శ్రీధర్ గుప్త డిమాండ్ చేశారు. బుధవారం గోదాము వద్ద పడిగాపులు కాస్తున్న లారీల డ్రైవర్లతో పాటు పలువురు రైతులతో శ్రీధర్‌గుప్త నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుండి సేకరించి వరి ధాన్యంను నూర్పిడి చేసి తిరిగి ప్రభుత్వానికి సరఫరా చేస్తుంటే జిల్లా రైస్‌మిల్లర్ల సంఘం చంద్రపాల్ తనపై కక్ష్య సాధింపు చర్యల్లో భాగంగా లారీలలో ఉన్న బియ్యం అన్‌లోడింగ్ చేయడం లేదని వాపోయారు. రైతులు పట్టించుకుని పంపిణీ చేసిన బియ్యం బస్తాలను 24 గంటలో గోదాముల వారు అన్‌లోడింగ్ చేసుకోవాలని ఆదేశాలు ఉన్నప్పటికి ప్రభుత్వ ఆదేశాలను బేఖాతర్ చేస్తూ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులుకు గాయత్రి గోదాము మేనేజర్ తోత్తులుగా వ్యవహరిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. గోదాములో సరిపడ కార్మికులు ఉన్న లారీలు రావటం లేదని సాకుతో వేరే గోదాముకు పంపించి, ఇక్కడ వచ్చిన శ్రీపాద పాడి, శ్రీవెంకటేశ్వర, శివసాయి పాడి ఇండస్ట్రీ, ఎల్లారెడ్డి నుండి వచ్చిన లారీలను నెల రోజుల పాటు బయట ఉంచి వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. ఒక లారీకి గాను రైస్ మిల్లర్ కార్మికుల చార్జీకి గాను రూ. 2300 లు, అసోషియన్‌కు రూ.9600లతో పాటు అదనంగా గోదాము ఇన్వెస్టర్‌కు లారీకి రూ.10,000 ల లంచం తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ఖర్చులు, నిల్వ నిధులపై లెక్కలు చూపించాలని జిల్లా అధ్యక్షులు చంద్రపాల్‌ను నిలదీసినందుకు కక్ష్య సాధింపుగా ఈ చర్యలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. గోదాము నిర్వాహకులు చేస్తున్న కక్ష్యసాధింపు చర్యలపై సివిల్ సప్లయి ఎండికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. తాను మక్తమాసాన్‌పల్లి వద్ద అన్నిరకాల సదూపాయలతో కూడిన గోదామును అద్దెకు తీసుకుంటే ప్రభుత్వం బియ్యం నిల్వలకు అనుమతించడానికి సుముఖంగా ఉంటే ఓర్వలేని చంద్రపాల్ తనపై లేనిపోని తప్పుడు ఆరోపణలు చేసి, అనుమతులను నిలిపి వేయించాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైస్ మిల్లర్లు నూర్పిడిన చేసే బియ్యం నాణ్యతను పరిశీలించే నాణ్యత ప్రమాణాల అధికారి నిర్లక్ష్యం కారణంగా లారీలు ఆగిపోతున్నట్లు ఆయన తెలిపారు. లారీల డ్రైవర్లు రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు గోదాము వద్ద పడిగాల్సులు ఉండాల్సి వచ్చిన, డ్రైవర్లకు తినడానికి బోజనం, టీ, బిడిలు కొనాలంటే గోదాముల నుండి 3 కిల్లో మీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుందని తెలిపారు.

గాయత్రి సివిల్ సప్లయ్ గోదాముల వద్ద రైస్ మిల్లర్స్ అసోసియన్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్ గుప్త రైతులతో కలిసి నిరసన చేస్తున్న దృశ్యం

శ్రీధర్‌గుప్తకు అన్యాయం చేస్తే సహించమంటూ రైతుల నిరసన

నియోజక వర్గంలోని రైతులకు రైతు బాంధవుడు శ్రీధర్ గుప్తను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తే సహించమంటు వెంకట్రావ్ పేట రైతులు రైస్ మిల్లర్లకు మద్దతుగా గాయత్రి సివిల్ సప్లయి గోదాములు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. రైతులు రామాంజనేయులు, దుర్గయ్య, సలీంలు మాట్లాడుతూ రైతులు ఆరు గాలం పండించిన పంట వర్షం తడిసిన, ముక్కిపోయిన, మొలకెత్తిన వరిధాన్యంను కొనుగోలు చేసి, రైతులకు మేలు చేసే శ్రీధర్‌గుప్త ఎదుగుదలను చూసి ఒర్వజాలక కొందరు ఆయనను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తే తగిన బుద్ధి చెప్పుతామని వారు హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే రైతు పక్షపాతి శ్రీధర్‌గుప్తకు తగు న్యాయం చేసి, తాను అద్దెకు తీసుకున్న మక్త మాసాన్‌పల్లి గోదాముకు అనుమతులు త్వరగా ఇవ్వాలని లేని పక్షంలో ఉద్యమం చేస్తామని రైతులు తెలిపారు.

ఈ విషయమైన గోదాము మేనేజర్ ఉపేందర్ రావును వివరణ కోరగా గత రెండు నెలల కింద అనగా 25/01/23 నుండి 21/2/23 వరకు 16 లారీల బియ్యం గోదాములో అన్‌లోడింగ్ చేసుకున్న దాదాపు రెండు నెలల నుండి నాణ్యత ప్రమాణాల పరీక్షలు చేయలేనందున ప్రస్తుతం గోదాము ఎదుట ఉన్న 13 లారీల బియ్యం అన్‌లోడింగ్ చేయలేక పోయమాని తెలిపారు. అలాగే పాత్రికేయులు, రైతుల సమక్షంలో మేనేజర్ జిల్లా సివిల్ సప్లయి అధికారికి ఫోన్ ద్వారా సమస్యను వివరించగా, క్యాలీటి కంట్రోలర్‌ను రెండు రోజులు పంపించి, లారీలను ఖాలీ చేయించుతామని హామి ఇవ్వగానే రైతులు, మిల్లర్ల యజమాని నిరసన కార్యక్రమంను విరమించారు. ఈ కార్యక్రమంలో లారీల డ్రైవర్లు యాదగిరి చారీ, ఎల్లారెడ్డికి చెందిన లారీల డ్రైవర్లు శర్పో ద్దీన్, ఖలీమొద్దీన్, ఆప్సర్, రాజు, జైలొసింగ్, ఇల్లియాజ్, వెంకట్రావ్‌పేట గ్రామానికి చెందిన రైతులు తదితరలు పాల్గొన్నారు.

క్రాప్ బుకింగ్ వివరాలను

వారం రోజుల్లోగా పూర్తి చేయాలి

పంట దిగుబడులకు అనుగుణంగా అదనంగా కొనుగోలు కేంద్రాలు : కలెక్టర్ రాజర్షిషా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

మెదక్ అర్బన్, మార్చి15 ప్రభాతవార్త : గత యాసంగి కంటే ఈ యాసంగిలో 50 వేల ఎకరాల్లో అదనంగా వరి పంట సాగు చేస్తున్నందున క్లస్టర్ వారిగా క్రాప్ బుకింగ్ వివరాలను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని, అదేవిధంగా పంట దిగుబడులకు అనుగుణంగా అదనంగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు తగు వివరాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా వ్యవసాయ విస్తరణాధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో రైతుబంధు, రైతుభీమా, రసాయనిక ఎరువులు, ఆరుతడి పంటలు, పంట రుణాలు, వ్యవసాయ అనుబంధ రుణాలపై క్లస్టర్ వారిగా వ్యవసాయ, ఉద్యాన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంక్ ఐఎఫ్ఎస్‌సీ కోడ్, బ్యాంక్ ఖాతా నెంబర్ తప్పుగా ఉండడం తదితర కారణాల వల్ల 10 ఎకరాల లోపు 2,879 మంది రైతులకు రైతుబంధు పడలేదని, ఇట్టి విషయం మంగళవారం జరిగిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో సభ్యులు కూడా తెలిపారని, వీటిపై ప్రత్యేక చొరవ చూపి క్లస్టర్ వారిగా అందరికీ రైతుబంధు అందేలా చూడాలన్నారు. చనిపోయిన రైతుల ఖాతాల వివరాలు తొలగించాలని, బ్యాంకు ఐఎస్ఎస్‌సీ కోడ్, బ్యాంక్ ఖ్యాతా నెంబర్లు సరి చూసుకొని యాప్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. రైతుభీమాకు సంబంధించి డెత్ సర్టిఫికేట్, ఫ్యామిటీ మెంబర్స్ సర్టిఫికేట్ విషయంలో ఇబ్బందులుంటే తెలపాలని, ఇట్టి పరిస్థితుల్లో చనిపోయిన రైతు కుటుంబ సభ్యులకు సకాలంలో రైతుబంధు అందేలా చూడాలన్నారు. రైతు వేదిక కేంద్రాలు అన్ని వినియోగంలో ఉంటూ వ్యవసాయ, ఉద్యాన శాఖలు సంయుక్తంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వాటర్ సోర్స్ ఉన్న దగ్గర వంద ఎకరాల్లో టమాటా పంట వేసి క్రాప్ బుకింగ్ చేయాలని సూచించారు. ప్రధాన మంత్రి కిసాన్ యోజన క్రింద ప్రతి ఒక్కరై కేవైసీ చేసుకోవాలని, లేకుంటే డబ్బులు రావని రైతులకు అవగాహన కలిగించాలని కలెక్టర్ సూచించారు. వచ్చే వానాకాలం సీజన్‌కు అవసరమైన రసాయనిక ఎరువులకు ఆయా సంస్థలకు ముందే ఇండెంట్ పెట్టుకోవాలన్నారు. బ్యాంకర్ల సహకారంతో ఆర్థిక సంవత్సరం ముగింపులోగా పంట రుణాలు, వ్యవసాయ అనుబంధ రుణాల లక్ష్యాలను అధిగమించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఆశాకుమారి, ఉద్యాన అధికారి నర్సయ్య, వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయాధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, ఉద్యాన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మల్చెల్మ అటవీ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జిల్లా అటవీ అధికారి శ్రీధర్‌రావు

పులి సంచారం పుకార్లను నమ్మవద్దు

జిల్లా అటవీ అధికారి శ్రీధర్‌రావు

జహీరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని మల్చెల్మ, గొడిగార్‌పల్లి గ్రామాల శివారులోని అటవీ ప్రాంతాలను జిల్లా అటవీ అధికారి శ్రీధర్‌రావు బుధవారం పరి శీలించారు. గత వారం రోజులుగా అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తోందని వార్తలు శిఖారు చేస్తుండటంతో జిల్లా అధికారి అటవీ ప్రాంతాన్ని పరిశీలించి మాట్లాడుతూ పులి సంచారం పుకార్లను ప్రజలు నమ్మవద్దన్నారు. పులి సంచరిస్తోందని గ్రామ సర్పంచ్ పాండురంగారెడ్డి ఫిర్యాదు మేరకు ఫారెస్ట్ రేంజ్ అధికారి రాధికరెడ్డి, గ్రామ సర్పంచ్ పాండురంగారెడ్డిలతో కలిసి అటవీ ప్రాంతాన్ని పరిశీలించామన్నారు. అటవీ ప్రాంతాల్లో పులి సంచరించినట్లు ఆనవాళ్లు కానరాలేదని, హైనా, తోడేళ్లు సంచరించి ఉండవచ్చన్నారు. రాత్రి ప్రాంతాల్లో ప్రజలు అటవీ ప్రాంతాల వైపు సంచరించకపోవడమే ఉత్తమమని సూచించారు.

శ్రీ విద్యాధరి క్షేత్రంలో వైభవంగా మూలనక్షత్ర వేడుకలు

వర్గల్, మార్చి 15 (ప్రభాతవార్త): తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా శంభుగిరిపై వెలుగొందుతున్న వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో బుధవారం మూల నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు, ఆలయ అర్చకులు మూల ఉత్సవానికి అంకురార్పణ చేశారు. అనంతరం అమ్మవారికి విశేష పంచామృత అభిషేకం, అలంకరణ, చండీ హోమం, లక్ష పుష్పార్చన, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా మూల మహోత్సవానికి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు, అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయంలో లక్ష పుష్పార్చన చేస్తున్న మహిళలు

వేతనాలు అందవు.. పూట గడవదు

-పంచాయితీ కార్మికులకు తప్పని తిప్పలు
-పట్టణాల బాట పట్టనున్న సర్పంచులు?

పాపన్నపేట, మార్చి 15, ప్రభాతవార్త: పంచాయితల్లో పనులు చేసే కార్మికులు వేతనాల కోసం కళ్లలో ఒత్తులు వేసుకుని చూడాల్సిన దయనీయ దుస్థితి దాపురించింది. రెక్కాడితే కాని డొక్కాడని స్థితిలో ఉండే కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు అందకపోతుండంటో పస్తులు ఉండక తప్పని దయనీయ స్థితి నెలకొంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే.. మండలంలో 36 గ్రామ పంచాయితీలు ఉండగా 154 మంది కార్మికులు (పారిశుద్యం, వాటర్‌మెన్, ట్రాక్టర్ డ్రైవర్, ఎలక్ట్రీషియన్, కారోబార్) పనులు చేసుకుంటున్నారు. కార్మికులకు నెలకు 8500 రూపాయలను అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. గుడ్డి కన్నా మెల్ల నయం అన్న చందంగా పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లి పనులు చేసుకోవడం కన్నా ఉన్న ఉళ్లోనే ఉంటూ పనులు చేయాల్సి ఉండటంతో 8500 రూపాయలతోనే తమ కుటుంబాలను సాకుకుంటూ వస్తున్నారు. ఆయా పంచాయితీలలో పనులు నిర్వహిస్తున్న కార్మికులకు గత 4 నెలలుగా వేతనాలు అందకపోవడంతో కార్మికుల కుటుంబ సభ్యులు పస్తులు ఉండాల్సిన దుస్థితి దాపురించింది. జనాభా లెక్కలను అనుసరించి కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘం నిదులు విడుదల చేయాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేసినా పంచాయితీలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ ఖాతాలను ప్రీజింగ్ చేయడంతో ఖాతాలు డబ్బులు ఉన్నా విత్‌డ్రా చేసుకునే అవకాశం సర్పంచులకు లేకపోవడం, ట్రెజరీకి చెక్కులు క్లీయర్ కాక కార్మికులకు జీతాలు చెల్లించుకునే పరిస్థితి లేకుండా పోయిందని సర్పంచులు, నెల నెల సర్పంచులు జీతాలు ఇస్తలేరని కార్మికులు ఆవేదన చెందుతున్నారు.

ట్రెజరీలో పాసింగ్-ప్రభుత్వంలో పెండింగ్

అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్లుగా గ్రామ పంచాయితీ ఖాతాల్లో నిధులు పుష్కలంగా ఉన్నా ఖాతాల నుంచి విత్‌డ్రా చేసుకునే అవకాశం గ్రామాల సర్పంచులకు నేరుగా లేకపోవడంతో పంచాయితీలో అభివృద్ధి పనులు చేసేందుకు, కార్మికులకు నెల నెల జీతాలు చెల్లించే పరిస్థితి కరువవడంతో సర్పంచుల పరిస్థితి అడకత్తెరలో పోకపచ్చలా మారిందని చెప్పడం అతిశయోక్తి కాదు. గ్రామాల్లో చేపట్టిన పనులకు బిల్లుల కోసం ట్రెజరీకి చెక్కులు పంపి నెలలు గడుస్తున్నా ప్రభుత్వం వద్ద పెండింగ్ అంటూ సమాదానాలు వస్తుండటంతో సర్పంచుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. కార్మికులకు చెల్లించాల్సిన జీతాలు, అభివృద్ధి పనుల కోసం చేసిన అప్పులు వడ్డీతో చెల్లించుకునేందుకు సకాలంలో ట్రెజరీ నుంచి నిధులు విడుదల కావాల్సి ఉంటుంది. ట్రెజరీలో ప్రీజింగ్‌ను ఎత్తివేసేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటూ గ్రామాల్లో అటు కార్మికులు, ఇటు సర్పంచుల సమస్యల పరిష్కారం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

పెద్దమ్మ జాతరకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 15, ప్రభాతవార్త :

పట్టణంలో ఈనెల 17 నుండి జరిగే పెద్దమ్మ జాతర ఉత్సవాలకు రావాలని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని ఆహ్వానించినట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పుట్టి యాదగిరి తెలిపారు. బుధవారం పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి వెళ్ళి ఎమ్మెల్యే ఇంటివద్ద ఆహ్వాన పత్రికను అందజేసినట్లు ఆయన తెలిపారు. జాతల ఉత్సవాలకు తప్పకుండా హాజరవుతానని ఎమ్మెల్యే తెలిపారన్నారు. కాగా ప్రతి యేడు రామాయంపేట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ఎమ్మెల్యేను కలిసినవారిలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజుతో పాటు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎర్రం ఆంజనేయులు ముదిరాజ్ సంఘం పెద్దలు రొయ్యల పోచయ్య, చిలుక స్వామి, అక్కల సిద్దరాములు, పోచమ్మల కిషన్, రొయ్యల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌కు...

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ముదిరాజ్ సంఘం జాతీయ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌కు ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్టి రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు పెద్దమ్మ జాతర ఆహ్వాన పత్రికను అందజేసారు.

ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం

ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

కొల్చారం, మార్చి 15 ప్రభాతవార్త: మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి, నాయిని జలాల్‌పూర్ తండా, నాయిని జలాల్‌పూర్ గ్రామాలలో బుధవారం తెలుగు దేశం పార్టీ కోఆర్డినేటర్, నర్సాపూర్ మాజీ సర్పంచి వెంకటరమణ ఆధ్వర్యంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ గతంలో తెలుగుదేశం అమలుపరిచిన అభివృద్ధి, సంక్షేమపథకాలను వివరించారు. పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు రామస్వామి ఉన్నారు.

కొర్విపల్లిలో...

కొర్విపల్లిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఏకే గంగాధర్ తదితరులు

చిన్నశంకరంపేట, మార్చి 15, ప్రభాతవార్త: మండలంలోని కొర్విపల్లి గ్రామంలో టీటిడిపి జిల్లా కో ఆర్డినేటర్ ఏకే గంగాధర్‌రావు బుధవారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,ఐటి రంగం అభివృద్ధి వంటి అంశాలపై గ్రామస్థులకు వివరిస్తూ కరపత్రాలను అందించారు. ఆయన వెంట నాయకులు ప్రభాకర్, మైసయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్

రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 15, ప్రభాతవార్త :

కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రామాయంపేట మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ అన్నారు. బుధవారం నాడు మున్సిపాలిటీలోని 6వ వార్డు పరిదిలోని వైశ్యా భవన్‌లో కంటి వెలుగు శిబిరాన్ని కౌన్సిలర్ దేమె యాదగిరితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంపూర్ణ అంధత్వ నిర్మూలన చేపట్టే విధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకమే కంటివెలుగు పథకమని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రజాప్రతినిధులు స్వయంగా కంటిపరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి, పాక్స్ చైర్మెన్ బాదె చంద్రం, ధర్మారం పిహెచ్‌సి డాక్టర్ హరిప్రియ, డాక్టర్ సంధ్య, హెల్త్ సూపర్‌వైజర్ సునంద, పిహెచ్ఎన్ సత్తమ్మ, డీవో భరత్, ఆప్తాలిక్ అసిస్టెంట్ నర్సింలు, మున్సిపల్ కమీషనర్ ఉమాదేవి, కౌన్సిలర్‌లు సుందర్‌సింగ్, చిలుక గంగాధర్, నాయకులు దేవుని రాజు, చింతల యాదగిరి, చంద్రపు కొండల్‌రెడ్డి, సరాఫ్ శ్యామ్, మల్యాల కిషన్, మెప్మా ఆర్‌పి స్వాతితో పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం తీరుతో సామాన్యుడిపై పెను భారం

ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేటలో చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట, మార్చి 15, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ధరల పెంపుతో సామాన్య ప్రజలపై పెనుభారం మోపుతుందని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణి చేశారు. మల్లుపల్లి గ్రామానికి చెందిన వికలాంగురాలు నిఖితను ట్రై సైకిల్‌ను అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పెదవారిని గోప్ప వారిగా మారుస్తుంటే, కేంద్ర ప్రభుత్వం ధరలను పెంచుకుంటూ వారిని మళ్లి పేదరికంలోకి తిసుకెళ్తుందని అన్నారు. కేంద్రానికి ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకోవడమే తెలుసని, అమ్మడం, ధరలను పెంచడం వంటి వాటిపై ఉన్న ఆసక్తి పేదల అభివృద్ధిపై లేకపోవడం బాధకరం అని అన్నారు. కార్పోరేట్లకు కోమ్ముకాస్తు పేద ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మాదవి, భారాస పార్టీ మండలాధ్యక్షుడు రాజు, రైభస కన్వీనర్ లక్ష్మారెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు యాదగిరి, తహసీల్దార్ మహెందర్, మదూర్ పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదిరులు పాల్గొన్నారు.

రెండు కుటుంబాలను ఆదుకున్న పిఏసిఎస్ చైర్మన్

శివ్వంపేట, మార్చి 15 ప్రభాతవార్త:

శివ్వంపేట మండలం పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి బుధవారం రెండు పేద కుటుంబాల్లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నగదు పరిహారంతో పాటు పెండ్లి సామాగ్రి, పుస్తె మెట్టెలు అందజేశారు. కొంతాన్‌పల్లి గ్రామానికి చెందిన కుల్ల స్వామి కూతురు ముత్యాలు వివాహానికి 15 వేల రూపాయల నగదుతో పాటు పెండ్లి సామాగ్రి అందజేశారు. అదేవిధంగా పాంబండ గ్రామానికి చెందిన తూప్రాన్ రమేష్ కూతురు లత వివాహానికి గాను పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలను ఎల్లప్పుడూ ఆదుకుంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఆకుల ఇందిరా శ్రీనివాస్, సర్పంచి గైనిబైటి శ్రీనివాస్‌గౌడ్, చెల్లి ప్రవీణ్ కుమార్, చింతల లక్ష్మారెడ్డి, దంతాన్‌పల్లి సర్పంచి కన్నారం దుర్గేష్, ఉప సర్పంచి ములుగు నాగేశ్వరరావు, జగన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

నర్సాపూర్, మార్చి 14, ప్రభాతవార్త:

నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌లో ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. బుధవారం నర్సాపూర్‌లో జరుగుతున్న ఇంటర్ పరీక్షలు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా జరిగాయని నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవిందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం ఐదు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నర్సాపూర్‌లోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాల, నర్సాపూర్ పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల,డిఎస్ఆర్ జూనియర్ కళాశాల, ఎల్లంకీ కళాశాలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఇంటర్ పరీక్షలకు ఈ 5 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1281 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 1150 మంది హాజరవ్వగా 131 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా ఐదు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు సజావుగా. ప్రశాంతంగా సాగాయని ఆయన తెలిపారు. అంతేగాక పరీక్ష కేంద్రాల వద్ద తాగునీటి సౌకర్యం, ప్రథమ చికిత్స ఏర్పాట్లను చేశామని తెలిపారు. అంతేగాక పరీక్షా కేంద్రాల వద్ద

పరీక్షా కేంద్రం వద్ద హాల్ టికెట్ నంబర్‌ను చూసుకుంటున్న విద్యార్థులు

ఎస్ఐ శివకుమార్ అధ్వర్యంలో సిబ్బందిచే గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ మేరకు నర్సాపూర్‌లో మొదటి రోజు ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

కొల్చారంలో...

కొల్చారం, మార్చి 15 ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు కొల్చారంలోని ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి సంవత్సరంలో 213 విద్యార్థులను కొల్చారం సెంటర్‌కు కేటాయించగా 207 మంది హాజరయ్యారు. ఆరు మంది గైర్హాజరయ్యారు. మొదటి సంవత్సరం తెలుగు పేపర్‌లో 166 మంది విద్యార్థులకు గాను 166 మంది విద్యార్థులు హాజరయ్యారు. హిందీ పేపర్‌లో 47 మంది విద్యార్థులకు గాను ఆరు మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 41 మంది విద్యార్థులు పరీక్ష రాశారని కళాశాల ప్రిన్సిపాల్ యతి రాజవల్లి తెలిపారు.

చిన్నశంకరంపేటలో...

చిన్నశంకరంపేట, మార్చి 15, ప్రభాతవార్త:

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రాల వద్ద అధికారులు అన్ని రకాల ఏర్పాటులు చేశారు. విద్యార్థులు అధికారుల సూచనల మేరకు ఉదయం 8 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పట్టణంలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేయగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 115 మందికి గాను ఒకరు గైర్హాజరు కాగా 114 మంది పరీక్షకు హజరయ్యారు. ఆదర్శ పాఠశాలలో 191 మందికి గాను తొమ్మిది మంది గైర్హాజరై 182 మంది పరీక్షకు హజరయ్యారు.

గర్భిణీలకు సీమంతం నిర్వహిస్తున్న ఎంపిపి, సర్పంచ్

అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు అన్నప్రాసన

వర్గల్, మార్చి 15 (ప్రభాతవార్త): గర్భిణీలు, బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఎంపిపి లతారమేష్‌గౌడ్, మజీద్‌పల్లి గ్రామ సర్పంచ్ బబ్బూరి లతాశివరాములుగౌడ్ పేర్కొన్నారు. బుధవారం వర్గల్ మండలంలోని మజీద్‌పల్లి గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీ మహిళలకు శ్రీమంతాలు, 6 నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ మహిళలు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, 6 నెలలు నిండిన చిన్నారులకు అందించాల్సిన ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ టి.సునీత, ఏఎన్ఎం ఉమారాణి, అంగన్‌వాడీ టీచర్ యాదమ్మ, భాగ్య, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

జగదేవ్‌పూర్, మార్చి 15 (ప్రభాతవార్త): మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన రాచకొండ నర్సింలు అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న మండల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేశ్, రజక సంఘం నాయకులతో కలిసి బుధవారం మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక సంఘం లాండ్రీ కన్వీనర్ రత్నాల కనకయ్య, మండల రజక సంఘం ఉపాధ్యక్షుడు వడ్లకొండ శ్రీనివాస్, జూపల్లి రాజశేఖర్, రాచకొండ ఆంజనేయులు, ఎడపల్లి వెంకటేష్, కోశాధికారి రాచకొండ బాల్‌నర్సయ్య, సంయుక్త కార్యదర్శులు, మండల కార్యవర్గ సభ్యులు నవీన్, ధర్మారం గ్రామ రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన వడ్ల నందు

వికారాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:

దారూర్ మండలం, కొండాపూర్ కలాన్ గ్రామానికి చెందిన కరీంపూర్ అనంతయ్య బుధవారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ యువ నాయకు లు వడ్ల నందు రూ.5 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వడ్ల నందు మాట్లాడుతూ, మృతుడి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని, ప్రభుత్వ పరంగా రావాల్సిన పథకాలు అందేలా తనవంతు కృషి చేస్తానని మృతుడి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ కలాన్ సర్పంచ్ పరమేష్, నాయకులు లక్ష్మయ్య ఉన్నారు.

యాసంగి పంటల పరిశీలన

బొంరాస్‌పేట, మార్చి 15 ప్రభాతవార్త : ఎడిఎ శంకర్ బొంరాస్‌పేట్ మండలం నాజ్‌ఖాన్‌పల్లి గ్రామంలో క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. యాసంగిలో రైతులు సాగుచేసిన పంటలను అయ న పరిశీలించి అవసరమైన సూచనలను చేశారు. ప్రస్తుత పరిస్థితులలో వరిపం టలో అగ్గితెగులు గమనించడం జరిగిందని నివారణ కోసం 0.6 గ్రా.ట్రైసైక్లో జోల్,1.5మి,లీ ఐసోప్రోథైయెలిన్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఎఈఓ హేమరెడ్డి,రైతులు పాల్గొన్నారు.

బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జీగా నర్మద కిష్టప్ప

కొడంగల్, మార్చి 15 ప్రభాతవార్త : హైదరాబాద్‌లో బిఎస్‌పి పార్టీ ప్రధాన కార్యలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్‌పి) కొడంగ్ల్ నియోజకవర్గ ఇంచార్జీగా అంగడిరైచూర్ నర్మద కిష్టప్పకు నియామక పత్రాన్ని అందించి ఆమెను అభినందించడం జరిగింది. పార్టీ సిద్ధాంత భావజా లాన్ని,బలోపేతం కోసం కృషిచేస్తానని అన్నారు. తనను నియోజకవర్గ ఇంచార్జీ గా నియామించిన రాష్ట్ర అధ్యక్షులు,పెద్దలకు ఆమేకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మాతా శిశు సంరక్షణకు న్యూట్రిషన్ కిట్

కుల్కచర్ల మార్చి15,ప్రభాతవార్త :

మాతాశిశు సంరక్షణే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా న్యూట్రిషన్ కిట్ పథకాన్ని ప్రవేశపెట్టిందని వైద్యాధికారిణి డాక్టర్ మాధురి,కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ చంద్రప్రకాష్ అన్నారు.బుదవారం కుల్కచర్ల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు కిట్‌లను అందజే శారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణిలో వచ్చే రక్తహీనతను అరికట్టడానికి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని మెరుగుపరచడానికి ప్రభు త్వం అందించే న్యూట్రిషన్ కిట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కిట్‌లో 7రకాల వస్తువులతో కూడిన బ్యాగ్ ఇవ్వడం జరుగుతుందని ప్రొటీన్లు,విటమిన్‌లు, మినరల్స్‌ను పోషక ఆమరం ద్వార అందించి రక్త హీనతను తగ్గించడం హిమోగ్లోబిన్ శాతం పెంచడం ఈ కిట్ లక్ష్యమని చెప్పారు.

వినతిపత్రం అందజేస్తున్న జైభీమ్ యూత్ సభ్యులు

హైమాక్స్ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలి

-జైభీమ్ యూత్ అధ్యక్షుడు కరుణాకర్

జగదేవ్‌పూర్, మార్చి 15 (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని అంబేద్కర్ జంక్షన్‌వద్ద సరైన విద్యుత్ దీపాలులేక ప్రజలు ప్రమాదాల భారిన పడుతున్నారని, రాత్రి వేళలో వాహనాలకు ఇబ్బందులు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని భీమ్ యూత్ అధ్యక్షుడు దార కరుణాకర్ పేర్కొన్నారు. బుధవారం అంబేద్కర్ జంక్షన్ వద్ద హైమాక్స్ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ కొత్త లక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి,ఈఓ హరిప్రసాద్‌లకు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో జైభీమ్ యూత్ కమిటీ సభ్యులు మచ్చ మహేష్, మచ్చ గణేష్, తుర్కపల్లి రాజు, మచ్చ దినేష్ పాల్గొన్నారు.

ఫీజుల బాదుడుకు స్వస్తిపలకాలి

నందిగామ మార్చి 15, ప్రభాతవార్త :

అడ్మిషన్ల పేరుతో హిప్పో క్యాంపస్ యజమానులు అధిక ఫీజులు వసూల్ చేయడంతో మారుమూల గ్రామీణ ప్రాంతం సామాన్యులపై మోయ లేని భారం పడుతుందని,ఫీజుల బాదుడు తక్షణమే తగ్గించాలని బుధవా రం రంగాపూర్ పరిసర ప్రాంతాల గ్రామీణులు మొర పెట్టుకున్నారు. రంగాపూర్ సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో హిప్పో క్యాంపస్ యాజమాన్య ప్రతినిధులతో సమావేశమైయ్యారు.ఈ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తనీయమని చెప్పి,మాట ఇచ్చి ఇప్పుడు మాట మార్చడం సమంజసం కాదని నాట్కో ట్రస్ట్ యాజమాన్యంపై విద్యార్థుల తల్లిదండ్రులు నిప్పులు చెరిగారు. గతంలో నాట్కో యాజమాన్యం మాదిరి హిప్పో క్యాంపస్, యాజమా నులు సామాన్యుల పట్ల ఉదరా స్వభావాన్ని చాటుకోవాలని సర్పంచ్ పదే పదే నచ్చజేప్పారు.నాణ్యతమైన విద్యతో పాటు పిల్లల వ్యక్తిత్వ వికా సానికి తోడ్పాటునందించి ఉన్నతులుగా తీర్చిదిద్దాలని హిప్పో యాజమా న్యాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో నందిగామ సింగిల్ విండో చైర్మన్ తోట రాజ్‌గోపాల్,ఉప సర్పంచ్ భర్తచంద్రశేఖర్, గ్రామపంచాయతీ సభ్యులు కల్వకోలు శేఖర్ గౌడ్,శ్రీనివాస్,గ్రామస్థులు,కోంగర మహేష్, దేవేం దర్,శ్రీను చారి,తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి గ్రామంలో పర్యటించిన ఎంపీడీవో విజయలక్ష్మి

యాచారం, మార్చి 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో ఎంపీడీవో విజయలక్ష్మి పర్యటించారు. ఈ సందర్భంగా ఈ కిట్ మార్కెట్ విలువ 1962 రూపాయలు ఉంటుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా ఉవ్వబడతాయని తెలిపారు.మొదటి కిట్‌ను 14 వారాల నుండి 27 వారాలు ఉన్నవారికి పిహెచ్‌సిలోనే ఇవ్వడం జరుగుతుందని 28 వారాల నుండి 34 వారాల వరకు సిహెచ్‌సి పరిగిలో ఇస్తారని వారు తెలిపా రు.మూడవ విడుతలో బాగంగా కుల్కచర్ల పిహెచ్‌సికి 74 కిట్లు వచ్చాయని వీటిని 8 ఆరోగ్య ఉపకేంద్రాలకు చెందిన గర్భిణులకు అందజేయడం జరుగు తుందని తెలిపారు. కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. అనంత రం గ్రామపంచాయితీ పనులను పరిశీలించారు. పల్లె ప్రగతి పనులు, నర్సరీ, కంపోస్టు షెడ్ పనుల పరిశీలించడంతో పాటు ఆఫీస్ రికార్డుల ను తనిఖీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్,ఈసీ,కార్యదర్శి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలి

కుల్కచర్ల మార్చి15,ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ భగవంతుని పట్ల భక్తిభావంతో మెలగాలని బిజేపి నాయకుడు మారుతి కిరణ్ భూనేటి అన్నారు.బుదవారం కుల్కచర్ల మండల పరిది లోని బండవెల్కిచర్ల గ్రామంలోని పాంబండ బ్రహ్మోత్సవాలలో కుటుంబ సమేతంగా ఆయన పాల్గొని మూలవిరాట్ రామలింగేశ్వర స్వామికి అభిషేకం నిర్వహించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో హిందూ దేవాలయాలకు విశిష్ట స్థానం ఉందని దైవానుగ్రహం వల్లే మానవ మనుగడ కొనసాగుతుందని అన్నారు.దైవసన్నిదిలో మానసిక ప్రశాం తతతో పాటు చేసే పనిలో పట్టు పెరుగుతుందని అన్నారు.వికారాబాద్ జిల్లాలోనే ఏకశిలా పర్వతంగా ఆద్యాత్మిక క్షేత్రంగా పాంబండ దేవస్థానం పేరు గడించిందని తెలిపారు.మరో రెండు రోజుల్లో మరోసారి ఆలయాన్ని దర్శించి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో బిజేపి మండల పార్టి అధ్యక్షుడు గాదె మహిపాల్ ముదిరాజ్, బిజెపి ఎం మండల అధ్యక్షుడు గడుసు మహిపాల్,మాజి సర్పంచ్ జానకిరామ్ చౌహన్,ఆలయ కమిటి చైర్మన్ రాములు,అర్చకులు పాండు,దశరథం, క మిటి సభ్యులు సంజయ్‌గౌడ్ మరియు బిజేపి నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన ధనలక్ష్మీ ఉత్సవాలు

శివ్వంపేట, మార్చి15 ప్రభాతవార్త:

శివ్వంపేట మండల కేంద్రంలో నెలకొని ఉన్న ధనలక్ష్మీ జాతర ఉత్సవాలు బుధవారం సాయంత్రం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతి సంవత్సరం విధంగానే ఈ సంవత్సరం కూడా అమ్మవారి ఉత్సవాలు వైభవంగా జరపాలని ఆలయ ధర్మకర్త ఇసుగారి చిన్న నర్సయ్య అందరి సహాయ సహకారాలతో ఏర్పాట్లు కల్పిస్తున్నారు. బుధ, గురు, శుక్రవారాల్లో అమ్మవారి దేవాలయం ముందు పటాలతో పాటు ఒగ్గు కథలు, శుక్రవారం రోజున అమ్మవారి బోనలు, బండ్ల ఊరేగింపు తదితర కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలకు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి భక్తులు పెద్దఎత్తున హాజరు కానున్నారు. భక్తులు ఒడి బయ్యంతో పాటు మొక్కులు కూడా చెల్లించుకుంటారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధర్మకర్త ఇసుగారి నర్సయ్య

లక్ష్మీదేవి అమ్మవారు

ఆధ్వర్యంలో నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శివ్వంపేట ఎస్ఐ రవికాంత్‌రావు ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించనున్నారు. ధర్మకర్త ఇసుగారి నర్సయ్య ఇంటి నుండి లక్ష్మీ అమ్మవారి చిత్రపటం ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. చివరి రోజు ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో పాటు రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, కేహెచ్ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి కీర్తన హనుమంతరావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, స్థానిక సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచి పులిమామిడి స్రవంతి నవీన్‌గుప్త తదితర ముఖ్య నేతలు, ప్రముఖులు, భక్తులు హాజరవుతారు. ఉత్సవాల సందర్భంగా దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

ఎస్టీ వసతి గృహంలో విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కేశురామ్ నాయక్

'పది'లో మంచి ఫలితాలు సాధించాలి

చిన్నశంకరంపేట, మార్చి 15, ప్రభాతవార్త: విద్యార్థులు పదవతరగతి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కేశురామ్‌నాయక్ సూచించారు. బుధవారం చిన్నశంకరంపేటలోని గిరిజన వసతి గృహాన్ని ఆయన బుధవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత విద్యా, వసతి సౌకర్యాలను కల్పిస్తుందని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. చదవుపై దృష్టి సారించాలని సూచించారు. నాణ్యమైన భోజనంను అందించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకు న్నారు. అనంతరం రికార్డులను పరిశిలించి, వార్డెన్ సత్యనారాయణకు పలు సూచనలు చేశారు.

ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలి

మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్ గోపాల్

నర్సాపూర్, మార్చి 14, ప్రభాతవార్త: ఇంటి పన్నులు వందశాతం వసూలుచేసి టార్గెట్‌ను పూర్తి చేయాలని నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ సిబ్బందికి సూచించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యు సిబ్బందితో కలిసి ఇంటి పన్నుల వసూలుపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ వెంకట్ గోపాల్ మాట్లాడు



కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న రోజాశర్మ

దేశానికే ఆదర్శం 'కంటి వెలుగు'

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ

చిన్నకోడూరు, మార్చి 15, ప్రభాతవార్త : కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి కూర మాణిక్యరెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కంటివెలుగు శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు అవసరం ఉంటే వెంటనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సత్యనారాయణరెడ్డి, వనితరవీందర్‌రెడ్డి, సదానందం గౌడ్, సరిత సంపత్, రాఘవరెడ్డి, శ్రీకాంత్, రాజిరెడ్డి, తిరుపతి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ 'కంటివెలుగు'ను వినియోగించుకోవాలి

కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంపిటిసిలు

దుబ్బాక, మార్చి15, ప్రభాతవార్త: అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలో తాళ్లపల్లి గ్రామంలో రెండో విడత కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ గోపరి ప్రియాంకయాదగిరి, ఎంపీటీసీ మంద చంద్రసాగర్, ఎంపీడీవో భాస్కర్‌శర్మ, వైద్యాధికారిని డాక్టర్ సాయి తేజస్విని కలిసి బుధవారం ప్రారంభిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏళ్లు పైబడిన వారు శిబిరానికి వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యాక్రమంలో కంటి వెలుగు ప్రోగ్రాం వైద్యాధికారిని డాక్టర్ సింధూజ,అంగన్వాడి సూపర్వైజర్ రాజేశ్వరి, ఎంపీటీ నరేందర్ రెడ్డి,ఐకెసి సి. పరశురాములు, అంగన్వాడి టీచర్ పాతూరి వెంకటలక్ష్మి,వెలుగు సిఏ స్వప్న,ఏఎన్ఎం సునీత ఆశా వర్కర్లు కవిత,పుష్పలత,కవిత,వైద్యా సిబ్బంది, పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

కోహెడ, మార్చి 15, ప్రభాతవార్త : మండలకేంద్రంలోని శ్రీపెద్దమ్మ తల్లి ఉత్సవాలలో భాగంగా బుధవారం మాజీ ఎంపిటిసి తిప్పారపు నాగరాజు, ఉప సర్పంచ్ యాద అశోక్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడు ఎడ్ల రామచంద్రం, దానబోయిన రాజయ్య, దానబోయిన సంతోష్, దానబోయిన కిష్ణస్వామి, దొంతుల రాజు, దానబోయిన సమ్మయ్య, జెట్టి జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యం

-ఎఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్

మాట్లాడుతున్న ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, మార్చి 15 (ప్రభాతవార్త): రైతు సంక్షేమంకోసమే సిఎం కెసిఆర్ పనిచేస్తున్నారని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహించిన సాధారణ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాల పాలనలో సిఎం కెసిఆర్ దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా కాలువలు, వాగుల్లో కాళేశ్వరం నీళ్లుపారుతున్నాయని, సిఎం కెసిఆర్ సాహసోపేత నిర్ణయంతోనే రైతులకు నీళ్లు వచ్చాయన్నారు. రైతులు బ్యాంకుల్లో రుణాలు తీసుకొని ఎన్‌పిఏగా ఖాతాదారులకు యూనియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంకుల్లో 50 శాతం నుండి 80 శాతం వరకు బకాయిలలో మాఫీ ప్రకటించడం జరిగిందని, రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈనెల 31 తేదీలోపు తమ బకాయిలు చెల్లించి అప్పు మాఫీ పొందాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, ఫ్యాక్స్ చైర్మన్ జేజల వెంకటేషంగౌడ్, వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, సెక్రటరీ జాన్‌వెస్లీ, డైరెక్టర్లు కుర్రె లలిత, బొల్లారం ఎల్లయ్య, భాస్కర్‌రెడ్డి, బాలకిషన్, యాదగిరి, మతిన్, రూబెన్, ఎన్‌సి.శ్రీనివాస్, అత్తెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

-జోడో యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన జశ్వంత్‌రెడ్డి

గజ్వేల్, మార్చి 15 (ప్రభాతవార్త): గజ్వేల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని టిపిసిసి డిలిగేట్ సభ్యుడు మాదాడి జశ్వంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని తన నివాసంలో హాత్ సే హాత్ జోడో యాత్ర వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు. జోడో యాత్ర సందర్భంగా మొదటగా ములుగు మండలం నుండి ప్రారంభం అవుతుందని, ఇంటింటికి వెళ్ళి బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అవినీతి పాలన గురించి ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను మోసం చేస్తున్న తీరుపై అవగాహన కల్పిస్తామన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో అసంతృప్తి ఏర్పడిందని, రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలకృష్ణారెడ్డి, దేవేందర్, విజయ్‌కుమార్, మండల మైనార్టీ అధ్యక్షుడు అజ్గర్, జిల్లా నాయకులు పంజాల రవిగౌడ్, నాగరాజు, శ్రావణ్‌కుమార్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న జశ్వంత్‌రెడ్డి తదితరులు

సిఎం కెసిఆర్‌కు మహిళలు అండగా నిలవాలి

డిసిసిబి చైర్మన్ దేవేందర్‌రెడ్డి

మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

కొండపాక, మార్చి 15, ప్రభాతవార్త : రాష్ట్ర రాజకీయాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కొండపాక రైతు వేదికలో ఐకెపి మండల సమైఖ్య ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ఎంపిపి ర్యాగల్ల సుగుణ, ఎంపిపి ఉపాధ్యక్షులు దేవి రవీందర్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. ముర్రుపాలను పిల్లలు పుట్టిన వెంటనే తాగించాలని కోరారు. మహిళల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యలక్ష్మి పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని చెప్పారు. బిజెపి ప్రభుత్వం ఆదాని, అంబానిల కోసమే గ్యాస్, పెట్రోల్ ధరలు పెంచుతూ సామాన్యుల జీవనాన్ని దుర్భరంచేస్తుందన్నారు. ఎంపిపి సుగుణ,ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవిరవీందర్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యలక్ష్మి పథకం కింద 8 రకాల వైద్య పరీక్షలు చేయించుకొవాలని కోరారు. మహిళలపట్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తుందని ప్రతిమంగళవారం ఆరోగ్యలక్ష్మి కింద పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాజకీయాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించారని చెప్పారు. గృహలక్ష్మి పేరుతో ఇండ్లులేని వారు నిర్మించుకుంటే రూ॥3 లక్షల ఆర్థిక సహాయం చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించరన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వనికి, సీఎం కేసీఆర్‌కు మద్దతుగా నిలుద్దామని పిలుపు నిచ్చారు. ఉమ్మడి మండలంలోని 25 గ్రామ పంచాయతీలల్లో ఉన్న 1009 మహిళ గ్రూపులకు రూ॥ 16,088680 చెక్కులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్టి మాధురి, ఎంపిడిఒ రాంరెడ్డి, మండల రైతు బందు సమితి కన్వీనర్ ర్యాగల్ల దుర్గయ్య, ఎంపిటిసిల మండల ఫోరం అధ్యక్షుడు చింతల సాయిబాబా, మండల సమైఖ్య అధ్యక్షురాలు మమత, ఎపిఎం శ్రీనివాస్, సర్పంచులు ముస్త్యాల కనకయ్య, సంజీవరెడ్డి, విఎఒలు, సిసిలు, మహిళ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ పట్టణంలో ఇంటర్‌మీడియట్ పరీక్ష కేంద్రం దృశ్యం

ఇంటర్‌మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం

-ఒక్క నిమిషం నిబంధనతో పరీక్షకు దూరమైన విద్యార్థులు

- బస్సుల కొరతతో పరీక్షలకు దూరమయ్యామని గగ్గోలు

హుస్నాబాద్, మార్చి 15,ప్రభాతవార్త : హుస్నాబాద్ డివిజన్‌లో ఇంటర్ మీడియట్ పరీక్షలు ప్రశాంతగా జరిగాయి. ఒక నిమిషం ఆలస్యమైతే అనుమతించమని నిర్ధేశించిన నిబంధనల కారణంగా మూడు పరీక్షా కేంద్రాల్లో ఐదుగురు విద్యార్థులను అనుమతించలేదు. దీంతో పరీక్షకు దూరమై విద్యార్థులు గగ్గోలు పెట్టారు. గ్రామాల నుండి బస్‌సౌకర్యం లేని కారణంగా పరీక్షకు సరైన సమయానికి చేరుకోలేకపోయామని, బతిమిలాడినా ఫలితం లేకపోయింది. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో మూడు పరీక్షా కేంద్రాలను నెలకొల్పారు. హుస్నాబాద్ బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల కళాశాలతోపాటు మోడల్‌స్కూల్‌లను ఏర్పాటుచేశారు. అక్కన్నపేట మండలం మంచనీళ్ల బండ, రామవరంతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గ్రామాల నుండి బస్సులు లేక విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ఆలస్యంగా చేరుకున్నారు. బాలురు,బాలికల కళాశాల పరీక్ష కేంద్రంలో 302,237మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 65మంది గైర్హాజరయ్యారు. ఇక మోడల్ కళాశాల కేంద్రంలో 242కు గాను 99మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. హుస్నాబాద్ ప్రాంతంలో పరీక్షలు ప్రశాంతగా సాగాయి.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

చిన్నకోడూరు, మార్చి 15, ప్రభాతవార్త : బిజెపి కిసాన్ మార్చా అధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ కార్యాలయలో తహశీల్దార్ విజయలక్ష్మికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పిట్ల పర్శరాములు మాట్లాడుతూ రైతు రుణమాఫీ లక్ష వడ్డీతో సహా చెల్లించి వెంటనే రైతులకు కొత్త రుణాలను అందించాలన్నారు. 24 గంటలు విద్యుత్‌ను సరఫరా చేసి రైతులు వేసిన వరి పంటలు ఎండిపోకుండా చూడాలన్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలు అందించాలన్నారు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ పథకం ద్వారా ప్రధాని మోడీ రైతులకు ఉచితంగా అందిస్తున్న కందులు,పెసర్లు, నూనె గింజలు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. జొన్నలను మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేసి మద్దతు ధర అందించాలన్నారు. కార్యక్రమంలో బిజెపి, కిసాన్ మోర్చా నాయకులు అక్కి సంతోష్‌కుమార్, బస్వరాజ్ మహేష్, రంగాచారి, భూమేష్‌గౌడ్, రాజిరెడ్డి, నిమ్మల శ్రీనివాస్, రమేష్, రవీందర్, సాయికిరణ్, సంతోష్, శేఖర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న బిజెపి కిసాన్ మోర్చా నాయకులు

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి శివరంజని

కొనుగోలు చేసే ప్రతీ వస్తువుకు రసీదు తీసుకోవాలి

జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని

హుస్నాబాద్, మార్చి 15,ప్రభాతవార్త : వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతీ వస్తువుకు రసీదును తీసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని అన్నారు. బుధవారం హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ గ్రామంలో అంతర్జాతీయ వినియోగదారు దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా సంఘాలకు నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ వినియోగదారులు తీసుకునే 20లక్షల లోపు వస్తువుల నాణ్యత విషయంలో ఏదైనా ఇబ్బంది ఎదురైతే జిల్లా వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి తగిన పరిహారం పొందవచ్చన్నారు. వస్తువుల రేటును బట్టి కోర్టు ఫీజులు ఉంటాయన్నారు. కుటుంబ తగాదాలతో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుని కాలం వృదా చేసుకోకుండా కుటుంబంలో,పెద్ద మనుషుల సమక్షంలో పరిష్కరించుకోవాలని సూచించారు. ఎలాంటి విషయంలో నైనా సరైన ఆధారాలు,హక్కులు లేకుండా ఫిర్యాదులు తమ వద్దకు వస్తే ఎలాంటి న్యాయం చేయలేమన్నారు. అనంతరం గ్రామైఖ్య మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పేపర్ ప్లేట్ల తయారీ, జూట్ బ్యాగుల తయారీ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్, న్యాయవాదులు సాయిని మల్లేశం,శ్రీదేవి,మురళి పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

హుస్నాబాద్, మార్చి 15,ప్రభాతవార్త : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ తోట మహేష్ అన్నారు. బుధవారం మండలంలోని పోతారం (ఎస్)లో గ్రామంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చదువుకోని వారి కంటే చదువుకున్న యువకులే ఎక్కువగా సైబర్ నేరాలకు గురవుతున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న దొంగతనాల గురించి వివరించారు. బ్యాంకుల వారు ఎప్పుడు కూడా ఫోన్ చేసి ఓటిపి అడగరని,ఒక వేల అలాంటి పోన్లు వస్తే వారికి అకౌంట్‌లకు సంబందించిన వివరాలు,ఓటిపిలు చెప్పవద్దన్నారు. ఒకవేళ సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 24 గంటల లోపు 1930కి లేదా నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే పోయిన సొమ్మును రికవరీ చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. అంతే కాకుండా ప్రజలకు సమస్యలు ఉన్నా, మహిళలు ఎలాంటి ఇబ్బందులకు గురైనా వెంటనే 100కు సమాచారం అందించి సహాయాన్ని పొందాలన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా షీటీమ్స్ 24 గంటలు పనిచేస్తున్నాయని గుర్తు చేశారు.

పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్ : ఎంపిపి

హుస్నాబాద్, మార్చి 15,ప్రభాతవార్త : పేదలకు వరం సీఎం రిలీఫ్‌ఫండ్ అని ఎంపిపి లకావత్ మానససుభాష్,జడ్పి వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మడప గ్రామానికి చెందిన ఎన్ పార్వతి, పొట్లపల్లి గ్రామానికి చెందిన ఎన్.శ్రీకాంత్, టి తిరుపతి, ఓదయ్య, కూచనపల్లి గ్రామానికి చెందిన కె.కనుకవ్వ, పోతారం గ్రామానికి చెందిన జి.మాధవి, మహ్మదాపూర్ గ్రామానికి చెందిన పిట్టల వెంకటలక్ష్మిలు గతంలో అనారోగ్యానికి గురై ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది అయిన ఖర్చులను స్థానిక ఎమ్మెల్యే సతీష్‌కుమార్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు వంగ విజయలక్ష్మివెంకటరామిరెడ్డి, బత్తిని సాయిలు,గీకురు రాజేశ్వరి,మాజీ మార్కెట్ చైర్మెన్ ఎడబోయిన తిరుపతిరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

వాడీవేడిగా మండల సర్వ సభ్య సమావేశం

సమస్యలకు పరిష్కారం చూపని సభలు, సమావేశాలు ఎందుకు ? అధికారుల తీరుపై మండిపడిన ప్రజాప్రతినిధులు...

మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు

అక్కన్నపేట, మార్చి 15, ప్రభాతవార్త సమస్యలకు పరిష్కారం చూపని సభలు సమావేశాలు ఎందుకు అని ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. బుధవారం అక్కన్నపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంపిపి మాలోతు లక్ష్మి భీలునాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశం వాడివేడిగా సాగింది. ఉదయం 10గంటలకు ప్రారంభమైన సమావేశానికి ప్రజాప్రతినిధులు ఆలస్యంగా వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంమై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అంగన్‌వాడీసెంటర్‌లలో తల్లిబిడ్డలకు, గర్భవతులకు పౌష్టికాహారం అందించడం లేదని సిడిపివో జయశ్రీని అడిగితే పొంతన లేని సమాదానాలు చెబుతోందని మండిపడ్డారు. గ్రామ పంచాయతీలలో అప్పులు చేసి చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లుల కోసం నెలల తరబడి అధికారుల చుట్టూ తిరుగుతున్నా సాంకేతిక సమస్యల పేరుతో కాలయాపన చేస్తూ తమను అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని కొంత మంది సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. 9 నెలలుగా నిధులు లేక గ్రామ పంచాయతీ సిబ్బందికి సైతం జీతాలు ఇవ్వకపోవడంతో నిత్యం వారు ఇండ్ల చుట్టూ తిరుగుతున్నారని వాపోయారు. మరో పది రోజుల్లో నిధులు మంజూరు చేయకుంటే గ్రామ పంచాయ తీకి తాళం వేస్తామని మరో సర్పంచ్ స్పష్టం చేశారు. ఒకవేపు తాము సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుంటే సమస్యల పరిష్కారం కోసం నిర్వహించేసమావేశంలో అయినా సమస్యలు పరిష్కారం కాకుంటే సమావేశాలు ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. నిర్వహించిన సమావేశానికి సంబందిత అధికారులు రాకుంటే సమస్యలను ఎవరికి చెప్పమంటారని మండిపడ్డారు.

తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ

జడ్పీ స్థాయి సంఘం సమావేశంలో మాట్లాడుతున్న రోజాశర్మ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: రానున్న వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటీ రోజాశర్మ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో బుధవారం 5వ, 6వ 7వ,1వ స్థాయి సంఘాల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శిశు సంక్షేమం, సాంఘీక సంక్షేమం, ఆర్థిక, ప్రణాళిక, పనులపై చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో రైతులకు విద్యుత్‌సరఫరాలో ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే వెంటనే కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. బీటీ రోడ్డు రెన్యువల్స్ పనులన్నీ వర్షాకాలంలోపు పూర్తి చేయాలని అధికారులను అదేశించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులన్నీ వచ్చే విద్యా సంవత్సరంలోపు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా అందించే పోషకాహారం సక్రమంగా లబ్దిదారులకు అందేలా చూడాలన్నారు. వసతి గృహాల్లో చదివే పదో తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమావేశాలలో జిల్లా పరిషత్ సభ్యులు, వివిధశాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోహెడలో చలివేంద్రం ప్రారంభం

కోహెడ, మార్చి 15, ప్రభాతవార్త : వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం అన్నారు. బిజెపి నియోజకవర్గ నాయకులు జెఎస్ఆర్ ఫౌండేషన్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా కొత్త బస్టాండువద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జెఎస్ఆర్ ఆధ్వర్యంలో రూ.1 లక్ష వ్యయంతో కూలింగ్ వాటర్ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జగన్ యాదవ్, శివకుమార్‌గౌడ్, రజినీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్,రమేష్, తిరుపతి, సత్యనారాయణరెడ్డి, రాజేందర్‌గౌడ్, పవన్‌రెడ్డి, సతీష్, సాగర్‌గౌడ్, శ్రీకాంత్, వెంకటస్వామి, రాజమౌళి,గ్రామస్తులు చాంద్‌పాషా, రవీందర్, లక్ష్మయ్య, లింగయ్య, షేక్ హిమామ్, రాజయ్య, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మిరుదొడ్డి, మార్చి 15, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సిద్ది భారతి భూపతిగౌడ్ అన్నారు. మండల పరిధిలోని మల్లుపల్లిలో బుధవారం సర్పంచ్ అధ్వర్యంలో లక్ష్మక్కపల్లి అర్‌విఎం అసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్య శిబిరంలో ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. శిబిరం ఏర్పాటు చేసిన అర్‌విఎం అసుపత్రి సిబ్బందికి అమె కృతజ్ఞతలు తెలిపారు. శిబిరంలో 200 మందికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు.

పేద వధువుకు రూ. 30 వేల సహాయం

గజ్వేల్, మార్చి 15 (ప్రభాతవార్త): పేద అమ్మాయి వివాహానికి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రూ.30 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్ మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలోని భారత్‌నగర్‌కు చెందిన పేద ముదిరాజ్ కుటుంబానికి చెందిన అనాథ అమ్మాయి పెళ్లికి రూ.30వేల నగదు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పిట్ల ఆంజనేయులు, కొట్టాల శ్రీనివాస్, నాచారం డైరెక్టర్ చింత శ్రీనివాస్, మర్కంటి కనకయ్య, విజయ్, శ్రీను, కిషోర్, జంగం శ్రీను, చిక్కుడు భగవాన్, ప్రసాద్, రంగయ్య, గొడుగు స్వామి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన చక్రధర్‌గౌడ్

బిజెపిలో చేరుతున్న చక్రధర్‌గౌడ్

సిద్దిపేట రూరల్, మార్చి 15, ప్రభాతవార్త : సిద్దిపేట పట్టణానికి చెందిన ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్‌గౌడ్ సతీసమేతంగా బుధవారం ఢిల్లీలో బిజెపిలో చేరారు. ఢిల్లీలోని బిజెపి కేంద్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జి తరుణ్‌చుగ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, బిజెపి చేరికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్, సునిల్ భన్సల్ అధ్వర్యంలో చక్రధర్‌గౌడ్ పార్టీలో చేరారు. దీంతో అయనకు పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అందరికీ కంటి వైద్యం అందేలా చూడాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కాశీనాథ్

నంగునూర్, మార్చి 15, ప్రభాతవార్త : అందరికీ వైద్యం అందించాలనే లక్ష్యంతో ఏర్పాటుచేసిన కంటి వెలుగుపై అవగాహన పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాశీనాథ్ వైద్య సిబ్బందిని అదేశించారు. బుధవారం మండల పరిధిలోని పాలమాకుల రైతు వేదికలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి కంటివెలుగు టార్గెట్‌ను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో క్యాంపు ఇంచార్జి డాక్టర్ శివకేశవరెడ్డి, పిహెచ్ఎన్ హేమలత, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఐకెపి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అండర్ 14 క్రికెట్ మ్యాచ్‌లో సత్తా చాటిన ధనుష్

**సిద్దిపేట రూరల్, మార్చి 15, ప్రభాతవార్త

విద్యార్థులకు వాటర్‌బాటిల్స్ అందజేసిన దృశ్యం

ఘనంగా మక్త్యసారం ప్రాథమిక పాఠశాలలో

స్వయం పాలన దినోత్సవం

మునిపల్లి, మార్చి 15, ప్రభాతవార్త: మునిపల్లి మండల పరిధిలోని మక్త్యసారం ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పాలనదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే గురువులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ వేసవి కాలం వచ్చిన కారణంగా వాటర్ బాటిల్స్‌ను శ్రీనివాస్ ఏపిఎమ్ పఠాన్‌చెరు మక్త్యసారం మరియు చీలపల్లి పాఠశాలలకు ప్రదానం చేయడం జరిగింది. అనంతరం మండల విద్యాధికారి దశరథ్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ చక్కగా చదువుకుని గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అనంతరం శ్రీనివాస్ ఏపిఎమ్ పఠాన్ చెరువును ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు ఈ వేసవి సమయంలో వాటర్ బాటిల్స్‌ను అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ కృష్ణయ్య, పెద్ద చెల్మెడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణుగౌడ్, కంకోల్ ప్రధానోపాధ్యాయురాలు సంతోషమ్మ, ఉపాధ్యాయులు వజ్రమాల,చీలపల్లి ఉపాధ్యాయురాలు ఉమారాణి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యం భరించలేక వ్యక్తి ఆత్మహత్య

చౌటకూరు, మార్చి 15, ప్రభాతవార్త: అనారోగ్యంతో అవస్థలు పడుతూ వచ్చిన వ్యక్తి జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్న సంఘటన గంగోజిపేటలో మంగళవారం రాత్రికి చోటు చేసుకుంది. ఎస్ఐ కథనం ప్రకారం... గంగోజిపేట గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ నీరుడి యాదయ్య (48) అనారోగ్యంతో అవస్థలు పడుతూ వస్తున్నాడు. సంగారెడ్డి శివారులోని ఎంఎన్ఆర్ ఆస్పత్రిలో చికిత్స అందుకున్నా ఆరోగ్యం కుదుట పడలేదన్నారు. ఈ నెల 12న మరో మారు సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందుకున్నా ప్రయోజనం కానరాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 14న రాత్రికి ఇంట్లో బీడీలు తెచ్చుకుంటానని కిరాణా కొట్టుకు వెళ్లిన యాదయ్య వేప చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మృతుడి కుమారుడు తలారి జయరాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

దాత సహకారంతో ఆలయానికి సిసి రోడ్డు

దాత సహకారంతో ఆలయానికి సిసి రోడ్డును ప్రారంభిస్తున్న దృశ్యం

న్యాల్‌కల్, మార్చి 15, ప్రభాతవార్త: దాత సహకారంతో మండలంలోని మల్గి గ్రామ శివారులోని శ్రీ నవనాథ్ సిద్దేశ్వర ఆలయానికి సిసి రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు మారుతి యాదవ్ బుధవారం పనులను ప్రారంభించారు. మండలంలోని మిర్జాపూర్(ఎన్) గ్రామానికి చెందిన బగ్లి మహేష్ పాటిల్ ఆలయానికి వెళ్లే భక్తులకు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకుని సిసి రోడ్డు నిర్మాణానికి తన వంతుగా 99వేల 999 రూపాయలను అందించగా నిర్మాణ పనులను పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. శ్రీ నవనాథ్ సిద్దేశ్వర ఆలయ కమిటి అధ్యక్షులు సిద్దారెడ్డి, సభ్యులు సంజురెడ్డి, విఠల్, బాబు, వైద్యనాథ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

18న మండల సర్వసభ్య సమావేశం

మనూర్, మార్చి 15, ప్రభాతవార్త: ఈ నెల 18వ తారీఖున మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ షాజీలోద్దిన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపిపి అధ్యక్షులు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి మండల సభ్యులు, ఆయా శాఖల అధికారులు హాజరుకావాలని ఎంపిడిఓ సూచించారు.

కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

రూ.2 లక్షల బీమా చెక్కు అందజేస్తున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

మర్కుక్, మార్చి 15 (ప్రభాతవార్త): పార్టీ కోసం అనునిత్యం పనిచేసే ప్రతి కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని గణేష్‌పల్లి గ్రామానికి చెందిన పద్మ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించింది. మృతురాలు గడియారం పద్మకు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున వారి కుటుంబసభ్యులకు మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రంలు రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబాలను ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కళ్ళలో పెట్టుకొని చూసుకుంటామని హామీ ఇచ్చారు. కెసిఆర్ ప్రభుత్వం హయాంలో ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలతో పాటు పార్టీ కోసం పనిచేసిన వారికి కూడా అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంజుల శ్రీరాములు, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, ఎంపిటిసి నరేందర్, ఉపసర్పంచ్ మహేష్, నాయకులు భీమ్‌రాజ్, రామ్‌రాజ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నర్సింలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కె2కె డ్రైవ్‌తో ఇండియా బుక్‌ఆఫ్ రికార్డ్స్‌లో నెక్సాన్ ఈవీ

భారతదేశపు అత్యంత విశ్వసనీయ డ్రివెన్‌ఈవీటాటా నెక్సాన్‌ఈవీ ఒక ఈవీ వేగవంతమైన కాశ్మీర్ నుంచి కన్యాకుమారి డ్రైవ్‌ను కవర్ చేయడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్‌రికార్డ్స్‌లో విజయవంతంగా ప్రవేశించిందని గర్వంగా ప్రకటించింది. నెక్సాన్ ఈవీ భారతదేశపు నంబర్ వన్ ఎలక్ట్రిక్ వాహనం 4003 కిలోమీటర్ల డ్రైవ్‌ను కేవలం 95గంటల 46 నిమిషాల్లో పూర్తి చేసింది.బహుళ నగర ప్రయాణాలను అత్యంత సామర్థ్యంతో విజయవంతంగా రుజువు చేసింది.

సర్వే నెంబర్ 1లో ప్రతి రైతుకు న్యాయం చేశాం : ఎమ్మెల్యే

పటాన్‌చెరు, మార్చి15 ప్రభాతవార్త: జిన్నారం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 1లో హెచ్ఎండీఏ చేపడుతున్న అభివృద్ధి పనుల కోసం భూములను అందించిన ప్రతి రైతుకు సంపూర్ణ న్యాయం చేశామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం జిన్నారం గ్రామ పంచాయితీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో 53 మంది రైతులకు ఎకరాకు 600 గజాల చొప్పున హెచ్ఎండీఏ లేఅవుట్‌లో ఇళ్ల స్థలాల పట్టాలను ఎమ్మెల్యే జీఎంఆర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఎండీఏ అభివృద్ధి కార్యక్రమాలకు భూములను అందించిన ప్రతి రైతుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అత్యాధునిక వసతులతో కూడి లేఅవుట్‌లో రైతుల కోరుకున్న చోట స్థలాన్ని అందించనున్నట్లు తెలిపారు. అభివృద్ధి జరిగేటప్పుడు కొద్ది మేర నష్టం జరగడం సహజమని, నష్టపోయిన ప్రతి ఒక్కరికీ పూర్తి స్థాయిలో న్యాయం అందించేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రతిపక్షాలు ప్రతి అంశాన్ని రాజకీయం చేయాలనుకోవడం దురదృష్టకరమని, అభివృద్ధి నిరోధకులుగా మారితే ప్రజలు తరిమికొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్‌గౌడ్, గ్రామ సర్పంచి లావణ్య శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దార్ దశరథ్‌సింగ్, గ్రామ పంచాయితీ పాలకవర్గం సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.



రైతులకు ఇళ్ల స్థలాల పట్టాలను అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్

20 మందికి ఎల్ఓసిలు అందజేసిన మాజీ ఎమ్మెల్యే

సదాశివపేట, మార్చి 15, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 20 మందికి బుధవారం సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ అందచేశారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరైన ఆనారోగ్యంతో అవస్థలు పడుతున్న వారు కార్పోరేట్ ఆస్పత్రుల్లో మెరుగైన చికిత్సలు అందుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులు మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు. బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, మండల అధ్యక్షులు గొల్ల ఆంజనేయులు, రైతు బంధు అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, సొసైటీ చైర్మన్ రత్నా కర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు సున్నిత సుధాకర్, పెద్ద గొల్ల సత్యనారాయణ, ఆహ్మద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సుధీర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు నవీన్, సర్పంచులు యేసయ్య, శేఖర్, అశోక్‌కుమార్, శ్రీహరి, నరేష్‌గౌడ్, హనుమంత్‌రెడ్డి, కుంద రాజు, మాణిక్యం, సలావుద్దీన్, దశరథ్, ప్రకాశ్, శ్రీనివాస్ నాయక్, కొడూరి అంజన్న, శ్రీశైలం, బలరాం రాజు కుమార్, కరుణాకర్, సత్యహరి, రమేష్, నబిసాబ్, రాజశేఖర్‌రెడ్డి, కుమ్మరి నర్సింలు, రాజు, అన్వర్, అయూబ్, కురేశీ, కొత్తగొల్ల సోమశేఖర్, జైన్ రాజు, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

-జిల్లా కోఆర్డినేటర్ కవిత

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా కోఆర్డినేటర్ కవిత

అల్లాదుర్గం, మార్చి15 ప్రభాతవార్త: మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాల కార్మికులు, వయోవృద్ధుల కార్యక్రమంపై అల్లాదుర్గం మండలం ముప్పారం ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం మెదక్ జిల్లా కోఆర్డినేటర్ కవిత అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు బాల్య వివాహాలు చేయకూడదన్నారు. తద్వారా కలిగే నష్టాలను ఆమె వివరించారు. బాల కార్మికులు, వయోవృద్ధులను ఇబ్బందులకు కలుగజేస్తే తమను సంప్రదించాలని తెలిపారు. బేటీ బచావో.. బేటీ పడావో, సెల్ఫ్ డిఫెన్స్, చిన్నపిల్లల కిడ్నాప్ తదితర అంశాలపై తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం కేటాయించిన హెల్ప్ నెంబర్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళల వేధింపులకు 181, వృద్ధుల సమస్యలకు 14567, దివ్యాంగులకు 1553 26, బాల్య వివాహాలు, బాలల హక్కులు, బాల కార్మికులకు 1098 నెంబర్లలో సంప్రదించాలని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌతమి, ఉపాధ్యాయులు లక్ష్మణ్, అంగన్వాడీ టీచర్ రమాదేవి, గర్భిణీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాలనీలో పర్యటిస్తూ సమస్యలను తెలుసుకుంటున్న కార్పోరేటర్ పుష్పనగేశ్

ప్రజలకు అందుబాటులో ఉంటూ.. సమస్యలు పరిష్కరిస్తా : కార్పొరేటర్

రామచంద్రాపురం, మార్చి 15, ప్రభాతవార్త : ప్రజలకు అందుబాటులో ఉంటూ డివిజన్ పరిధిలో సమస్యలు ఉంటే పరిష్కరిస్తానని రామచంద్రాపురం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేశ్ పేర్కొన్నారు. బుధవారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పోరేటర్ బస్తీ దర్వన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్ పరిధిలోని కానుకుంట కాలనీలో పర్యటించి ప్రజలను సమస్యలను అడగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేశ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కార్పోరేటర్‌గా అవకాశం కల్పించిన ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. తాగునీటి సమస్య, డ్రైనేజి పైప్‌లైన్ అమర్చడం జరిగిందన్నారు. సిసి రోడ్డు పనులను దశల వారిగా పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. పాడైన రోడ్ల మరమ్మత్తులకు వెంటనే ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కాలనీలో పరిశుద్ధ పనులు కొనసాగుతున్నాయా లేదో అని కాలనీ వాసులను అడగితెలుసుకున్నారు. సిసి రోడ్డు వేయడంతో మ్యాన్ హోల్ తెరుచుకోకపోవడంతో నేతనంగా వేసిన పైప్‌లైన్ నుంచి డ్రైనేజి పొంగిపొర్లుతోందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేయగా వెంటనే సమస్య పరిష్కరించాలని జలమండలి అధికారులను ఆదేశించారు. కూలిపోయిన రిటైనింగ్ వాల్‌ను నిర్మాస్తామని కార్పోరేటర్ హామి చేశారు. ఏఈ ప్రభు, జలమండలి ఏఈ జనార్ధన్, సీఎ మల్లేశ్, శ్రీనివాస్, రాజు, సాయి, శ్రీను, శ్యామ్, గౌస్ పాల్గొన్నారు.

ఈదుల నాగులపల్లిలో స్వయం పరిపాలన

స్వయం పాలన జరుపుకుంటున్న విద్యార్థుల దృశ్యం

రామచంద్రాపురం, మార్చి 15, ప్రభాతవార్త: తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఈదులనాగులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో విద్యను అందుకుంటున్న 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠశాలకు చేరుకోవడంతో పాఠశాలలో పండగ వాతావరణం కానవచ్చింది. డిఈఓగా ఎం తరుణ్‌కుమార్, ఎంఈఓగా పి మనోజ్, పీఈటిగా టి కిరణ్, ఉపాధ్యాయులుగా స్రవంతి, దివ్యలక్ష్మి, అర్చిత, వైష్ణవి, వేణు, కార్యాలయ సబార్డినేట్‌గా అభిలాష్‌లు వ్యవహరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోచయ్య పేర్కొన్నారు. ఒక రోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన ఉత్తములకు పాఠశాల బాధ్యులు అభినందించి బహుమతులు అందచేశారు.ఎన్ఎంసి చైర్మన్ కృష్ణ, ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, శ్రీనివాస్ రాథోడ్, మురళిధర్, అనిత, తావుర, లక్ష్మీ సత్యశ్రీ జ్యోతి, అనిత ప్రకాశ్, సాయిలీల తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేసిన దాతకు సన్మానం

ఝరాసంగం, మార్చి 15, ప్రభాతవార్త: ప్రభుత్వం పాఠశాల అభ్యున్నతికి ఆ దాత ఏకంగా 6లక్షల రూపాయలను విరాళంగా అందించి తన దాతృత్వాని చాటుకున్నారు. లక్షలు పెట్టెలో, బ్యాంకుల్లో మూలుగుతున్నా సమాజశ్రేయస్సుకు విరాళాలు అందించే దాతలు కొందరే ఉంటారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రాంతం కాకపోయినా గ్రామాన్ని దత్తత తీసుకోవడం, పాఠశాలలో తన బంధు, మిత్రులు చదువుకోకున్నా ఆ దాత పాఠశాలకు 6లక్షల రూపాయలను విరాళంగా అందించారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... హైద్రాబాద్ నిజాం పేటకు చెందిన ఆధ్యాత్మిక వేత్త కొలన్ భద్రారెడ్డి మండలంలోని బర్దీపూర్ గ్రామాన్ని దతత్త తీసుకుని ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలను కార్పోరేట్ పాఠశాల లకు దీటుగా నిర్వహించేందుకు భద్రారెడ్డి 6లక్షల రూపాయలను అందించడంతో పాటు చిన్నారుల పార్కు, విద్యార్థుల కోసం ప్రొజెక్టర్, బర్దీపూర్ గ్రామ ముఖద్వా రానికి, దత్తగిరి ఆశ్రమానికి రాజగోపురం ఏర్పాటుకు తన వంతుగా ఆర్థిక సహకారం అందించారు. గ్రామానికి చేరుకున్న భద్రారెడ్డిని గ్రామస్థులు భాజా భజంత్రీలతో ఘనంగా ఊరేగింపుగా పాఠశాలకు వరకు ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాత్రికి పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

దాత భద్రారెడ్డికి సన్మానిస్తున్న దృశ్యం

వార్షికోత్సవాన్ని పురష్కరించుకుని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆలపించిన భక్తి పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివలక్ష్మి కృష్ణ, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు జీవన్‌రావు, సంగారెడ్డి శ్రీనివాసులు, ఆయా గ్రామాల ప్రజాప్రతి నిధులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో కాన్షీరాం జయంతిని జరుపుకుంటున్న బిఎస్‌పి నాయకులు

కంగ్టిలో కన్షీరాం జయంతిని జరుపుకుంటున్న దృశ్యం

చౌటకూరులో కన్షీరాం జయంతిని జరుపుకుంటున్న దృశ్యం

ఘనంగా కన్షీరాం జయంతి వేడుకలు

జహీరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త: బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు, కాన్షీరాం 89వ జయంతిని బహజన సమాజ్ పార్టీ నియోజ కవర్గ అధ్యక్షులు ఆయుదాల అలెగ్జాండర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కో-ఆర్డినేటర్ సతీష్ గొల్ల హాజరై కాన్షీరాం చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. కాన్సీరం చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్దు, జిల్లా ఇంచార్జి ఎన్ జగదీశ్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఇక్బాల్, నియో జకవర్గ ఇంచార్జిలు ఎం సతీష్, శశికాంత్, సుధీర్, బాధ్యులు మహమ్మద్ వాయిద్, ఎం పద్మారావు, సునీ ల్, మండల కమిటి అధ్యక్షులు ఎం శ్రీనివాస్, పి సంగ్రామ్, రాహుల్, నాగరాజ్, ఆశీర్వాదం, నాయకులు అప్జల్, సలవుద్దీన్‌పటేల్, షఫీ, సిద్దార్థ్, దస్తగిరి పాల్గొన్నారు.

కంగ్టిలో..

కంగ్టి, మార్చి 15, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కంగ్గి గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం కన్షీరాం 89వ జయంతి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కన్షీరాం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శంకర్, మహిపతి నాయక్, లక్ష్మణ్, దేవిదాస్, విజయ్, సంగ్రామ్, మారుతి, నరేష్, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

చౌటకూరులో...

చౌటకూరు, మార్చి 15, ప్రభాతవార్త: మండల కేంద్రమైన చౌటకూరులో బుధవారం కన్షీరాం 86వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కన్షీరాం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జి కరుణాకర్, యం శ్రీకాంత్, డి అశోక్, డి పోచయ్య, డి దిలీప్, బి జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పాఠశాలను పాత స్థలంలోనే నిర్మించాలి

పటాన్‌చెరు, మార్చి15 ప్రభాతవార్త: జిన్నారం గ్రామ పంచాయితీ పరిధోని ఉన్నత పాఠశాలను జిన్నారం గ్రామంలో ముందు ఎక్కడైతే పాఠశాల ఉండేదో అక్కడే నిర్వహించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఒక సంవత్సరం నుండి జిన్నారం గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో పాఠశాలను నిర్మించి అక్కడా పాఠశాలను కొనసాగిస్తున్నారని, వర్షాకాలం, ఎండా కాలం విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉందని, పాఠశాలు ముందు ఎక్కడైతే ఉండేదో గ్రామ పరిధిలోని ప్రాథమిక పాఠశాల ప్రక్కన 10వ తరగతి వరకు నిర్మించి కొనసాగిస్తే బాగుటుందని విన్నవించారు. గ్రామసభలో ఎన్నిసార్లు చెప్పినా సర్పంచి పట్టించుకోవడం లేదని, ముఖ్యంగా ఆడపిల్లలకు చాలా ఇబ్బందిగా ఉందన్నారు.దోమడుగు రమేష్, విద్యార్థులు తల్లిదండ్రులు పూడురు సుధాకర్, తొర్రి యాదగిరి, కోరబోయిన నర్సింలు, దాచారం బాలరాజ్, ఇదిగాని మల్లేష్, ఎరుపుల యాదగిరి తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

స్వయం పరిపాలన జరుపుకుంటున్న విద్యార్థులు

న్యాల్‌కల్, మార్చి 15, ప్రభాతవార్త: మండల కేంద్రమైన న్యాల్‌కల్ గ్రామంలోని శ్రీ వాణి విద్యాలయంలో విద్యార్థులు బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. డిఈఓగా యం ఫిర్‌దోస్, ఎంఈఓగా సిద్దార్థ్, ప్రధానోపాధ్యాయులుగా సర్వేశ్వర్, ఉపాధ్యాయులుగా మౌనిక, భాగ్యలక్ష్మి, ధనలక్ష్మి, భువనేశ్వరి, భాగ్యవంతి, శివనీల, శివాంజలి, శ్రీభాను, ఖజాబీ, వైష్ణవి, శ్రావణి, హారిక, మహేష్, సంజన, అశ్విని, వీరారెడ్డి, చరణ్, విశ్వతేజ, రహీమ్, ఉమస్తాకిన్, గణేష్‌రెడ్డి, జి కార్తీక్, అబ్దుల్ రహీం, ఉదయ్, ఆఫ్రోజ్‌లు నిర్వహించారు.

బొబ్బిలిగామలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ కుమార్

సదాశివపేట, మార్చి 15, ప్రభాతవార్త: మండలంలోని బొబ్బిలిగామ గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ నల్లోల్ల కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో నిర్వహిస్తున్న శిబిరాన్ని గ్రామానికి చెందిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంచాయితీ కార్యదర్శి చంద్రనిశా, ఉప సర్పంచ్ సురేష్, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు మక్సూద్, రైతు కో-ఆర్డినేటర్ అడివయ్య, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

8వ వార్డులో ఘనంగా మహిళా దినోత్సవం

మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

సదాశివపేట, మార్చి 15, ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకుని పట్టణంలోని 8వ వార్డులో బుధవారం ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. 8వ వార్డులోని హనుమాన్‌నగర్ కాలనీలో సాయి స్లం సమైఖ్య వరలక్ష్మి, మౌనికల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి కౌన్సిలర్ వడ్ల మహేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై కేక్‌ను కట్ చేశారు. ఏడిఎంసి సువర్ణ, సిఓ రమాదేవి, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు కల్పన, డాన్స్ టీచర్ భాత్యరేఖ పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

మహిళలకు చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

మనూర్, మార్చి 15, ప్రభాతవార్త: మహిళల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మనూర్‌లోని ఇందిరా క్రాంతి పథకంలో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం మంజూరు చేసిన వడ్డీలేని రుణాల చెక్కులను మహిళా సంఘాలకు ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఎంపిపి అధ్యక్షులు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి, ఐకెపి ఎపిఎం వంశీకృష్ణ, సర్పంచ్ శివాజీరావు పాటిల్, ఎంపిటిసి సభ్యులు రాములు, రాజశేఖర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విఠల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

లీడ్ చాంఫియన్‌షిప్ ఇంగ్లీష్ చాంప్ విజేత ముస్కాన్‌సింగ్

భారతదేశపు అతిపెద్ద స్టూడెంట్ చాంఫియన్‌షిప్ విజేతలను వెల్లడించిన లీడ్ ఏపీలోని ప్రతిభ ఎడ్యుకేర్ స్కూల్‌కు చెందిన ఎస్‌ముస్కాన్ సింగ్‌ను లీడ